Rajiv Gandhi University of Knowledge Technologies-Andhra Pradesh
Catering to the Educational Needs of the Gifted Rural Youth of Andhra Pradesh
(Constituted under the A.P Govt. Act 18 of 2008 and recognized as per Section 2(f) of UGC Act, 1956)

# Pre-New Year Celebrations with Old-Age People at Mother Theresa Charitable Trust - Vempalli

Date of the program : 31-12-2021
Venue : Mother Theresa Charitable Trust, Vempalli
Number of Volunteers Participated : Around 50 Members

**Brief Overview of the event**

NSS volunteers actively involved all old age people in cake cutting and distributed walkers and Celebrated Pre-New Year Celebrations on 31-December 2021 with Old-Age People at Mother Theresa Charitable Trust - Vempalli



## అనాథవృద్ధులకు వాకర్స్ ప్రదానం

**వేంపల్లె మేజర్ న్యూస్ :** పట్టణపరిధిలోని మదర్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలోని అనాథవృద్ధులకు మంగళవారం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వాకర్స్ ను ప్రదానం చేశారు. అనంతరం అనాథవృద్ధులతో కలిసి నూతన సంవత్సరానికి ముందస్తు స్వాగతం పలికారు. అలాగే కేక్ కట్ చేసి 2022 నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మునిబాబు ఆధ్వర్యంలో కంప్యూటర్ సైన్స్ విభాగం నందు అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న సి. సునీత సహకారంతో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఈ వాకర్స్ ను ప్రదానం చేయడం చాలా సంతోషదగ విషయమన్నారు. అంతేకాకుండా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఆయన అభినందించారు. అనంతరం అక్కడ ఉన్న వృద్ధులు మాట్లాడుతూ మాకు ఈ వాకర్స్ ను ప్రదానం చేసినందుకు, నూతన సంవత్సర వేడుకలను మా మధ్య నిర్వహించడం చాలా ఆనందం కలిగించిందన్నారు. అలాగే ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కసిరెడ్డి సంధ్యరాణి, పరిపాలనాధికారి డాక్టర్ బి. కొండారెడ్డి లు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అభినందిస్తూ ఇలాంటి సేవ కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని చేయాలని ఆకాంక్షిస్తూ..కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బాబా ఫకృద్దీన్, శ్రీ హర్షిణీ, చందనశ్రీ, రాజేశ్వరి, నవీన్ భార్గవ్, సాయినందిని, అఖిల, అఫ్జల్, అనాథవృద్ధులు పాల్గొన్నారు.

అనాథవృద్ధులకు వాకర్స్ ప్రదానం చేస్తున్న దృశ్యం







